## విశాఖపట్నం జిల్లా లో ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీలు/మున్సిపాలిటీలు/GVMC ల పరిధిలో మీసేవ కేంద్రములు నిర్వహించుటకు గాను మీసేవ నిర్వాహకుల నియామకం కొరకు ప్రకటన.

&&&&&

(జి.ఓ. యం. ఎస్. నెం 0175 తేది: 13-07-2016 ది.డైరెక్టర్ ఇ.ఎస్.డి. (మీసేవ) ఆంధ్రప్రదేశ్)

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీలు/ మునిసిపాలిటీలు/GVMC ల పరిధిలో మీసేవ కేంద్రములు నిర్వహించుటకు గాను మీసేవ నిర్వాహకుల నియామకము కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుండి తేది: 08.06.2017 నుండి 17.06.2017 వరకు జిల్లా వెబ్‌సైట్ www.visakhapatnam.nic.in ద్వారా ధరఖాస్తులు కోరబడుచున్నవి.

**మీసేవ దరఖాస్తుదారునకు కావలసిన అర్హతలు:**

1. ఏదైనా డిగ్రీ ( B.Tech / B.C.A / B.Sc Computers / B.Sc Science / B.Z.C / B.Pharmcy / B.Com / B.A ) ఉత్తీర్ణులై వుండవలెను.
2. మీసేవ కేంద్రము ఏర్పాటు చేసే గ్రామ పంచాయతీ / మున్సిపాలిటీ / GVMC వార్డ్ నివాసి అయి వుండాలి.
3. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వుండాలి మరియు కనీసం M.S Office తెలిసి వుండాలి. Internet వాడుకలో పరిజ్ఞానం కలిగి వుండాలి.
4. ఎంపిక ప్రతిభ, ప్రాధాన్యత మరియు విధ్యార్హత ఆధారముగా నిర్ణయింపబడును.
5. ఎంపికైన అభ్యర్థి స్వయముగా మీసేవ కేంద్రం నిర్వహించ వలెను.
6. మున్సిపాలిటీ మరియు GVMC పరిధిలో ఎంపికైన అభ్యర్థులుకు ప్రస్తుతం వున్న మీసేవ కేంద్రానికి కనీసం 500 Mtrs. (0.5 KM) దూరములో మీసేవ కేంద్రం నిర్వహించుటకు అనుమతి ఇవ్వబడును.

➢ **దరఖాస్తు ధారులు దరఖాస్తుతో పాటుగా ఈ క్రింది పత్రములను జత చేయవలెను.**

(i) విధ్యార్హత ధృవపత్రం. (డిగ్రీ సర్టిఫికేట్)

(ii) వయసు తెలియ చేసే ధృవపత్రం (పదవ తరగతి మార్కులజాబితా).

(iii) నివాస ధ్రువపత్రం (రేషన్ కార్డు లేక ఓటర్ ఐ.డి కార్డు లేక ఏదైనా స్థానికతను ధ్రువపరిచే ఆధారము ).

(iv) ఆధార్ కార్డు.

(v) పాస్‌పోర్ట్ సైజు ఫోటో.

(vi) డి.డి కాపీ (రూ.150/-). (in favor of "The Convener, DeGS", Visakhapatnam).

- పైన నిర్దేశించిన అర్హతలు, మరియు ప్రాధాన్యతలకు సంభందించిన ధృవీకరణ పత్రములు జతపరచబడని యెడల సదరు దరఖాస్తు మీసేవ కేంద్రం మంజూరుకొరకు పరిశీలించబడవు.
- దరఖాస్తు దారులు ఇది వరలో మీసేవ, మీకోసం, ప్రజావాణి మరియు కలెక్టర్ కార్యాలయమునకు నేరుగా సమర్పించిన అభ్యర్దులు కూడా తప్పని సరిగా ఆన్ లైన్ ద్వారా పైన పేర్కొన్న వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకొనవలెను.
- అర్హులైన అభ్యర్థులకు వారి ఒరిజినల్ ధ్రువపత్రములు పరిశీలించుటకు నియామకపు అధికారి సూచించిన ప్రదేశం మరియు తేదీలలో హాజరు అగుటకు గాను మా యొక్క కార్యాలయం నుండి కాల్ లెటర్స్ జారీచేయబడును. అభ్యర్థుల ఎంపిక ప్రతిభ మరియు ప్రాధాన్యత ఆదారముగా నిర్ణయించబడును. ఈ విషయములో నియామకపు అధికారిదే తుది నిర్ణయం.
- అభ్యర్దులు తమ దరఖాస్తులను www.visakhapatnam.nic.in నందు ఆన్ లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.

  అభ్యర్దులు దరఖాస్తు రుసుము క్రింద రూ.150/-లు (రూపాయలు నూటయాభై మాత్రమే) "The Convener, District e-Governance Society, Visakhapatnam" వారి పేరున ఏదైనా ప్రభుత్వ బ్యాంకులుచే జారీ చేయబడిన డి.డి. రూపమున చెల్లించవలెను. దరఖాస్తు రుసుము ఎట్టి పరిస్తుతలలోను వాపసు ఇవ్వబడదు.

(గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ/GVMC లలో ఎక్కడ నూతన మీసేవ కేంద్రం మంజూరుకు అవకాశం కలదో సదరు సమాచారం www.visakhapatnam.nic.in అనే వెబ్ సైట్ నందు పొందుపరచబడినవి)

జిల్లా సంయుక్త కలెక్టర్ - II

విశాఖపట్నం.